



# అడల్ట్స్ ఓన్లీ!

''నేను మన కొలీగ్ సావేరితో రాత్రంతా గడిపాను తెల్సా'' అన్నాడు సుందరం క్యాంటీన్లో .

ఎంతైనా టిఫిను, కాఫీ స్పాన్సర్ చేశాడు కదా అందుకే 'ఆహా!' అంటూ అతనికి షేక్ హ్యాండిస్తూ లేని ఉత్సాహాన్నీ కుతూహలాన్ని ప్రదర్శిస్తూ అడిగారు రమణ్రావు, రాజారావులు. ''బాగా కో-ఆపరేట్ చేసిందా? మళ్ళీ మళ్ళీ వస్తానందా? ఏ హోటల్‌కు తీసుకెళ్ళావేంటీ? ఎంతదాకా ఖర్చుచేశావో...అయినా నీవు ఖర్చు విషయంలో బోన్‌లెస్ బొనంజావే మరి!''

సిగరెట్ పఫ్ గాఢంగా లోపలకు పీల్చి గాల్లో కొదిలేస్తూ సీరియస్‌గా చెప్పసాగాడు సుందరం- ''అఫ్‌కోర్స్! కరెన్సీని మనం ఆడించాలే కానీ మనల్ని కరెన్సీ ఆడించకూడదని నమ్ము



తాను నేను. నిజంగా ఇప్పటిదాకా మన ఆఫీసులోని రంభ, రమకృష్ణ, రవళి, రోజా వగైరాలను ఎప్పుడో ఎంజాయ్ చేసేశాను. ఎన్నోసార్లు హోటళ్ళకు తీసుకెళ్ళాను. అది వేరే సంగతి. కానీ సావేరి ఇచ్చిన మజాతో పోల్చుకుంటే వాళ్ళంతా ఈమె ముందు బలాదూరే బ్రదర్.''

ఇంతలో సావేరి రానే వచ్చింది క్యాంటీన్‌కి. ఆమె పక్కనే ఆ సోకాల్డ్ సుస్మితా, రంభ, రమ్యకృష్ణలు కూడా వున్నారు. వాళ్ళు ఆ కొంతమంది లేడీ కొలీగ్స్‌కు పెట్టిన నిక్‌నేమ్స్ అవి. ఒక్క సావేరికే ఏ పేరూ పెట్టలేదు. అందుక్కారణం ఆమె నడక, నడవడిక, ఆమె పొందిక, అణుకువ. ఆమె సంస్కారం సంప్రదాయం అలాంటివి. అందుకే ఆఫీసులో అందరికీ 'సావేరి' అంటే ఎంతో మన్నన మర్యాద గౌరవమూ!

కానీ అలాంటి సావేరి నిన్న సుందరంతో హోటల్ గదిలో గడిపిందా? నిజానికి ముందు విన్నవెంటనే రమణ్రావ్, రాజారావ్ నమ్మలేక షాకైపోయారు.

ఇంతలో సావేరిని అలా చూడగానే వెంటనే నోట్లో సిగరెట్ కిటికీలోంచి బయటకు విసిరేసాడు సుందరం. అది గమనించిన ఆ ఇద్దరూ అడిగారు. ''అదేంటీ అలా సిగరెట్ రెండు దమ్ములు పీకి బయటకు విసిరేశావ్-నైటంతా బుక్ చేసుకున్న కాల్‌గర్ల్‌ని ఒక్క గంటకే పంపేసినట్లు?''

''సావేరి నిన్నరాత్రి నాతో ఒట్టేయించుకుంది తెల్సా. సిగరెట్లు తాగకూడదంటూ. చూశారా! ఆమెకి నేనంటే ఎంతప్రేమో!'' సమర్థించుకున్నాడు సుందరం.

ఇక నమ్మకుండా వుండలేకపోయారు వాళ్ళిద్దరూ. అందుకే ఆ మూల టేబులు దగ్గర కూర్చున్న సావేరి వైపు అలాగే కన్నార్పకుండా చూస్తుండిపోయారు రాజారావు, రమణ్రావు.

''వయస్సు థర్టీప్లస్ అయినా ఇంకా స్వీట్ సిక్స్‌టీన్‌లాగే ఎంత బాగుంది బ్రదర్ సావేరి! నవ యవ్వనవతిలా సౌందర్య దేవతలా ఎంత బాగుంది! ఇప్పుడే ఇలా వుందంటే పదహారేళ్ళ పరువంలో ఇంకెంత అందంగా వుండేదో! మగాళ్ళ మతులు పోగొడుతూండేదేమో!'' అన్నాడు రాజారావు అలాగే చూస్తూ.

''ఇప్పుడు మాత్రం పోగొట్టడం లేదా!? బంగారు వన్నెలో యవ్వనం కట్టలు తెంచుకుని ప్రవహించబోతూ ఆగిపోయినట్టుగా వుంది సావేరి అందం. ఆ పొడవైన ఆకారం, తీగలా నాజూకు శరీరం, ఒళ్ళంతా తానే అన్నట్టుగా పొగరుబోతుతనంగా పొడుచుకొస్తున్న వక్షసంపద..చూశారా చూశారా ఆ సావేరిని చూస్తుంటేనే నాకు 'అడల్ట్స్ ఓన్లీ స్టోరీ' వచ్చేస్తోంది'' అన్నాడు తమకంగా రమణ్రావ్.

''అయితే ఇంటికెళ్ళి ఆఫీసు కాగితాల మీద రాసుకో ఆ అడల్ట్స్ ఓన్లీ స్టోరీ. నాకైతే పిచ్చిమూడ్ పిచ్చపిచ్చగా వచ్చే

## రంగుటద్దాలు

**-మువ్వా శ్రీనివాస్**

స్తోంది. అన్నట్లు సావేరీకి 'రాశి' అనే పేరు పెట్టేద్దాం బ్రదర్'' అన్నాడు రాజారావ్.

ఇంతలో సావేరి తన ఫ్రెండ్సుతో టీ తాగేసి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

ఆమె అలా 'సామజ వరగమనా..' అన్నట్లుగా అదే..ఏనుగులా అడుగులు వేస్తూ నడుస్తున్న అందగత్తెను అలాగే చూస్తుండిపోయారు కళ్ళూ నోళ్ళూ మూయకుండా రమణ్రావ్, రాజారావ్‌లు.


కానీ సుందరం ఆమెను అసలు పట్టించుకోనట్లే వుండి ఆమె వెళ్ళిపోగానే మళ్ళీ సిగరెట్ ముట్టించాడు.

''సల్వార్ సూటులో ఆమెని చూస్తేనే ఇలా నరాల బలహీనత తెచ్చేసుకుంటున్నారే. మరి బర్త్‌డే సూటులో చూసిన నేను ఇంకేమైపోవాలో చెప్పండి'' అడిగాడు సుందరం.

అతని ఆ మాట వినడంతోటే ఆ 'రావు'లిద్దరికీ ఉత్సాహం కట్టలు తెంచుకుని ''నిజంగా లక్ అంటే నీదిరా సుందరం! ఇంతకీ రాత్రేం చేశావ్ కాస్త డీటెయిల్డ్‌గా సోదాహరణలతో చెప్పవా..ప్లీజ్'' అంటూ బతిమాలారు.

అప్పుడు ఆనందంగా చెప్పడం మొదలెట్టాడు సుందరం.

''ఇక్కడైతే అందరూ చూస్తారని సావేరి మన ఆఫీసుకు ముందు బస్టాపు దాకా నడుచుకుంటూ వెళ్ళింది ముందు. నేను బైక్ మీద అక్కడకెళ్ళి పికప్ చేసుకుని సావనీర్ హోటల్‌కు తీసుకెళ్ళాను. ఆ హోటల్ మేనేజర్ మన ఫ్రెండ్ కదా. అందుకే ఫస్ట్‌ఫ్లోర్‌లోని నా లక్కీ నంబరు రూమ్‌నంబర్ సిక్స్-సిక్స్ ఫర్ సెక్స్ నాకోసమే ఎవరికీ ఇవ్వకుండా వుంచి రూమ్ తాళాలు నా చేతికిచ్చాడు. అఫ్‌కోర్స్ ముందురోజే ఫోన్ చేసి చెప్పాననుకో. ఆ రూమ్‌నంబరు సిక్స్. నిజంగా ఎంత కన్వీనియెంట్‌గా వుంటుంది! బాల్కనీ వుంటుంది. అక్కడ నుంచుంటే బయట ప్రపంచం ఉరుకులు పరుగులు పెడుతున్న ప్రపంచం కనిపిస్తుంది'' అని చెప్పుకుని పోతుంటే రాజారావు అడ్డుపడ్డాడు.




''మధ్యలో అంతరాయానికి చింతిస్తున్నాను. అంత అందమైన అమ్మాయిని నీతో తీసుకెళ్ళి బాల్కనీ.డేష్ బయట ప్రపంచం డేష్ చూడొచ్చు అంటావేంటి?'' అడిగాడు.

అప్పుడు చెప్పాడు సుందరం ''అంటే ఇక అదేపనిగా బెడ్‌మీద దొర్లడం కదా! టీవీలో ఓ ప్రోగ్రామ్‌కూ మరో ప్రోగ్రామ్‌కూ మధ్య ప్రకటనలు వస్తూంటాయా లేదా? ఇదీ అలాగే. సరే నన్ను వివరంగా చెప్పనీయ్. అలా వెళ్ళి రూము తలుపులు మూసేయడం ఆలస్యం సావేరి నన్ను గట్టిగా కావలించుకుంది.

దాంతో నా శరీరం వేడి ఆవిర్లు కమ్ముకున్నట్టుగా అయిపోయింది. నేనూ నా చేతిని ఆమె సన్నని నడుం మీద వేసి చుట్టూ నిమిరాను.

అక్కడ ఆ పని కుడిచేతికి అప్పచెప్పి ఎడం చేత్తో ఆమె ఛాతీమీద రాశాను. దాంతో ఆమె ఆ 'బిగ్ బూమర్స్' మోహావేశంతో మరింత బిగుతై నా కుడిచేతిని కూడా అక్కడికే రప్పించుకున్నాయ్.

ఆమె మాత్రం నా శరీరానికి తన శరీరం మొత్తం బిగియార కౌగిలించుకుని నన్ను గాఢంగా తనకు హత్తుకుని నా పెదాల్ని గట్టిగా ముద్దెట్టుకుంది.

''ముందు స్నానం చేసి ఫ్రెష్ అవుదాం. ఆఫీసు వాసన వస్తోందింకా?'' అన్నాను. అందుకు నవ్వుతూ..''ముందో ప్రోగామ్ అయిపోతే ఆ తర్వాత స్నానం చేసి ఫ్రెషప్పయితే..ఇక మీ ఓపిక రాత్రికి ఎన్ని ప్రోగ్రామ్స్ వేస్తావో చూద్దాం'' అంది.

అప్పుడు రాజారావు మళ్ళీ ఆశ్చర్యంగా అడిగాడు. ''అలా అమాయకంగా నిదానంగా వుండే సావేరి కనబడదుగానీ ఇంత ఫాస్టా..? ఆమెలో ఇంత లస్టా?!''

''అబ్బా రాజా! నువ్వుండు. నీవు చెప్పు సుందరం! ఆ తర్వాతేమైంది?'' అడిగాడు రమణ్రావ్ కుర్చీలోనే బాసినపట్టేసుక్కూచుంటూ.

తిరిగి కొనసాగించాడు సుందరం తన 'కామాయణం'.

''బెడ్‌మీద సావేరి మీద నేను, నాకింద సావేరి. అలా సావేరి పెదవుల్ని నా పెదాల్తో అందుకున్నాను. ఆ అధరామృతాన్ని ఎంతసేపు గ్రోలానో..ఆ తర్వాత..అలా..అలా..ప్రోగ్రామ్స్ స్టార్ట్స్..అలా..ఆ సావేరీ సుందర సుకుమార సౌందర్యం ఎంతసేపు నలిగిపోయిందో నాకు తెలీదు. కానీ ఆమె శరీరంలో నేను ముద్దుపెట్టుకున్న చోటల్లా ఎర్రగా కందిపోయి చెమట బిందువుల్తో మా ఇద్దరి శరీరాలు తడిసిపోయాయి...సావేరి చివర్లో ఏమందో తెలుసా..'మా ఆయన్తో నాకు సుఖం లేదు. డైవోర్స్ ఇచ్చేస్తాను. నన్ను పెళ్ళి చేసుకో సుందరం' అంటూ ఒకటే గొడవ చేసిందనుకో''

సుందరం చెప్పుకుపోతుండగా అప్పుడొచ్చాడు ప్రభాకర్. అతనొచ్చి వాళ్ళతో జాయిన్ అవగానే రాజారావు, రమణ్రావ్ ఇద్దరూ ''సావేరి సుందరంతో రాత్రంతా గడిపిందట'' అంటూ చెప్పారు.

దాంతో ప్రభాకర్‌కు కోపం నషాళాని కంటుకుంది. ''చూడు సుందరం! నీవీ జన్మకు మారవురా. సావేరి ఎలాంటిదో నాకు తెల్సు. చిన్నప్పట్నుంచీ మా వీధిలోనే వుండే ఆ అమ్మాయి నడక నడవడిక వేలెత్తి చూపడానిక్కూడా అవకాశం ఇవ్వదు. నిజానికి ఆమె నిప్పులాంటి నిప్పు. ఏదో నీవు చెడు తిరుగుళ్ళు తిరుగుతూ ఎవరో ఒకరిద్దరు నీతో గడిపిన కాల్‌గర్ల్స్ గొప్పకోసం మేం 'వర్కింగ్ వుమెన్' అని చెప్పుకున్నంత మాత్రాన వర్కింగ్ వుమెన్ అంటే చీప్ క్యారెక్టర్లని వీళ్ళకు నీవు ఎంగేజ్ చేసినట్లు లేనిపోని అభూత కల్పనలతో నీ మానసిక పైశాచిక ఆనందం కోసం ఎందుకురా ఆడవాళ్ళ జీవితాల్లో నిప్పులు పోస్తావ్. ఇప్పటికే నీవు చేసుకున్న లేనిపోని చెడు ప్రచారం మూలంగా మందాకినీని వాళ్ళాయన వదిలేశాడు. రంగు గ్లాసెస్ పెట్టుకుని ప్రపంచాన్ని చూస్తే ప్రపంచం మొత్తం రంగుల్లోనే కనబడుతుందిరా. అందుకే వాటిని తీసేసి చూడు'' అంటూ సుందరం కూలింగ్ గ్లాసెస్ తీసేసి అతని జేబులో వుంచాడు ప్రభాకర్.


ఇంతలో రాజారావు, రమణ్రావ్ ఏదో అనబోతోంటే ''అసలు మీరేరా వీడ్నిలా పిచ్చివాడ్ని చేస్తున్నది. వీడు పెట్టించే వెధవ కాఫీ టిఫిన్లకు కక్కుర్తిపడి నీవు వీరుడివి, ధీరుడివి, శూరుడివి అంటూ రెచ్చగొడుతుంటారు. దాంతో వీడు లేనిపోనివన్నీ ఊహించేసుకుని నిజంగా జరిగినట్లే మీకు చెప్తుంటాడు'' అన్నాడు కోపంగా ప్రభాకర్.

సుందరం మాత్రం ప్రభాకర్ మాటల్ని ఖాతరు చేయకుండా కొట్టిపడేస్తూ తిరిగి జేబులోంచి గ్లాసెస్ పెట్టుకుని అటుగా వెళ్తున్న ఆడవాళ్ళని చూడసాగాడు.

''సర్లేకానీ నీ కోసమే వెతుకుతున్నా. కొంచెం ట్రెజరీ ఆఫీసుదాకా వెళ్ళిరావాలి. నీ రికమెండేషన్ కావాల్రా. ప్లీజ్ నీబండి మీద వెంటనే వెళ్ళొచ్చేద్దాం'' అన్నాడు ప్రాధేయపడుతున్నట్లుగా ప్రభాకర్.

''నీ రికమెండేషన్ కావాలీ'' అంటూ అతనలా ప్రాధేయపడేసరికి గర్వంగా కాలర్ ఎగరేస్తూ ''పద వెళ్దాం'' అన్నాడు సుందరం.

బైక్ మీద ఇద్దరూ ట్రెజరీకి వెళ్ళారు. అక్కడకు వెళ్ళగానే ''ముందో కప్పు కాఫీ


ముగ్గు: వి.స్వప్న (బాలానగర్, మహబూబ్‌నగర్ జిల్లా)

# కష్టజీవుల పండుగ సంక్రాంతి

పల్లె ప్రజలంతా ఎంతో అపురూపంగా జరుపుకునే పండుగ 'పంటల పండుగ'. ఈ పండగ అనేక పేర్లతో, అనేక రూపాలతో వ్యవహరింపబడుతున్నప్పటికీ సంవత్సరమంతా ఎండనక, వాననక కష్టించిన పంటను ఇంటికి తెచ్చే తరుణంలో జరుపుకునే ఆనందదాయకమైన పండుగిది. సిరిసంపదలను తెచ్చిపెట్టే పండుగలకు పండుగ సంక్రాంతి.



సంక్రాంతి పండుగను ముఖ్యంగా ముగ్గుల పండుగగా పేర్కొనవచ్చు. పండుగ నెలరోజుల ముందు నుంచే ముగ్గుల సంబరాలు మొదలవుతాయి. ఈ ధనుర్మాసం రోజులలో ఇళ్లముందు ఇంతులు తీర్చిదిద్దే రంగవల్లులు తెలుగువారి సాంస్కృతిక జీవనంలో ఉజ్వల ఘట్టాలని చెప్పవచ్చు.

కేవలం ఈ సంక్రాంతి పండుగలు తెలుగువారికే పరిమితంకాదు. అయినప్పటికీ తెలుగువారి సంక్రాంతి శోభ పల్లెల్లో ప్రత్యేకంగా కానవస్తుంది. నిండు గర్భవతిలాగ పండిన పంటలతో కళకళలాడే వరి పొలాలు, పండ్ల తోటలు, ఆకుతోటలు, కూరగాయల తోటలు, పూలతోటలతో సంక్రాంతి శోభ ఎంతో వైభవోపేతంగా వుంటాయి తెలుగువారి పల్లెటూళ్లు.

హేమంత రుతుధర్మాన్ని వ్యక్తం చేస్తూ తెల్లని పొగ మంచుతో నిండిన వరిపొలాలలో రైతులు ఎంతో ఆనందోత్సాహాలతో పని చేస్తుంటారు. పండిన పంటల్ని గాదెలలో నింపుతున్న కర్షక జనాలతో కొత్తగా పెళ్లయిన నవదంపతుల్ని పిలిపించడానికి పంపే యజమానులతో సంక్రాంతి పండుగలకు వచ్చే చుట్టాలు, అల్లుళ్లతో నిండి వుంటుంది తెలుగు కుటుంబం.

అటువంటి అనుభూతిని, ఆనందాన్ని వింత సోయగాలను వ్యక్తీకరించే సంక్రాంతి పండుగ వైభవాన్ని ఆధునిక తెలుగు కవులు తమతమ కావ్యాలలో ఏ విధంగా ప్రతిఫలింపజేసారో చూస్తే ఆశ్చర్యం, ఆనందం కలుగుతుంది.

సుప్రసిద్ధ తెలుగు కవులైన పింగళి, కాటూరి అనే జంటకవులు తమ తొలకరి కావ్యంలో 'పౌష్యలక్ష్మి' అనే ఖండికలో ఏవిధంగా చిత్రీకరించారంటే పౌరుషానికి, ప్రతీకారానికి వెలమ దొరలు కడు ప్రసిద్ధులు. సహజంగా పలనాటి సీమలో వెలమలు ఈ కోడిపందాలు ఆడి తమ ప్రతాపం వ్యక్తీకరించారని ప్రాచీన తెలుగు చారిత్రక గాథలు తెలుపుతున్నాయి. తెలుగువారు ఆదిలో శూరులు, అంత్యంలో భీరువులు అన్న అపప్రదను తొలగించడానికి మన జంటకవులు ఈ సన్నివేశాన్ని కావ్యంలో కవిత్వీకరించారనడంలో అతిశయోక్తికి తావులేదు.

తెలుగు లెంక బిరుదాంకితుడు అభినవ తిక్కన అనిపించుకున్న తుమ్మల సీతారామమూర్తి తన పరివంట కావ్యంలో తెలుగువారి సంక్రాంతి భోజనాన్ని గూర్చి నక్కదోసకాయ బజ్జీ, గుమగుమలాడే పైరనం, కాయకూర, ముదురు గుమ్మడిపండు, ముదురుపులుసు, గడ్డ పెరుగు.

చెరకు రసం వంటి వంటకాలు గూర్చి చక్కగా వివరించారు సుప్రసిద్ధ కవులు విమర్శకులు ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి ఒక సంస్కృత కవి రచించిన హేమంత రుతు వర్ణానికి సంబంధించిన శ్లోకాన్ని తీరుని పరిశీలిస్తే హేమంత రుతువులో చలి ఎంత తీవ్రంగా వుంటుందో మనకు తెలుస్తుంది. మార్గశిర పుష్య మాసాలు రెండు విపరీతమైన చలిగాలులతో మంచుతో నిండి వుంటాయి. జడివానలు కురవడం, చేత నేలంతా తడిసిపోయి మంచుతో నిండి వుంటాయి. జడివానలు కురియడంచేత నేలంతా తడిసిపోయి మంచుతో కప్పబడి వుంటుంది. ఈ భావాన్నే ఇంద్రకంటివారు సంస్కృత శ్లోకం అనుసరించి రచింపబడ్డ తెలుగు పద్యంలో వ్యక్తీకరించారు.

సహజంగా ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పుష్యమాసంలో వస్తుంది. సంక్రమణ పుణ్యకాలాన గుమ్మడి పండ్లు బ్రాహ్మణులకు దానమిస్తారు. కన్నె ముత్తైదువలు తలంటి పోసుకుని కొత్త బట్టలు కట్టుకుంటారు. బొమ్మలకొలువు ప్రతి ఇంట నిండుతనాన్ని తెస్తుంది.

సంక్రాంతి పండుగలలో విశేషం భోగిమంటలు. భోగి పీడ వదిలిపోయి తమ ఇంట సంక్రాంతి శోభ వెల్లివిరియాలని కోరుకుంటూ చాలామంది సంక్రాంతి లక్ష్మిని ప్రార్థిస్తారు.

-ధరణీప్రగడ సత్యమూర్తి

సిగరెట్ పీకాలి'' అంటూ సుందరం క్యాంటీన్లోకి దారితీశాడు. ప్రభాకరే టోకెన్లు తీసుకుని కాఫీ కప్పులతో ఓ టేబుల్ ముందు సెటిలయ్యారు.

ఇంతలో అక్కడ వీళ్ళిద్దరూ కూర్చున్న టేబులు దగ్గరే వచ్చి కూర్చున్నారు బహుశా ఆ ఆఫీసు స్టాఫ్ కాబోలు.

అందులో ఒకతను కాఫీ తాగుతూ అక్కడకొచ్చిన ఓ మహిళను చూపిస్తూ..

''అరేయ్! పుణ్యవతితో రాత్రంతా గడిపాను తెల్సా. అర్రే..ఏం కో-ఆపరేట్ చేసిందీ..మైగాడ్! ఉదయం ఎంతకీ నన్ను వదల్లే. పెళ్ళిచేసుకొమ్మని ఒకటే గొడవ.''

అంతే! సుందరం తాగుతున్న కప్పులోని కాఫీ కోపంగా అలా అంటున్నతని ముఖాన కొట్టి ''యూ రాస్కెల్! నా భార్యనే అంత మాటంటారా? నా భార్య నిప్పురా. నిన్న రాత్రంతా నీతో గడిపిందా..యూ బాస్టర్డ్! నా ఇంట్లో నా పడగ్గదిలో నా పక్కలో వుందిరా..'' అంటూ ఆవేశంగా అరిచాడు.

అప్పుడు ప్రభాకర్ అందుకున్నాడు ''అదేంటి సుందరం! నీవు సావేరితో గడిపానన్నావ్‌గా రాత్రంతా?''

అంతే ఆ మాటలకు సుందరం ముఖంలో కత్తివేటుకు నెత్తుటి చుక్కలేదు. ఇంకేం మాట్లాడాలో తోచలేదు.

ఇంతలో పుణ్యవతి సుందరం దగ్గరకొచ్చి ''ఏంటీ ఇలా వచ్చారు? ముందు మీరు శాంతించండి. గొప్పలకోసం మేం దాన్ని అనుభవించాం, దీన్ని అనుభవించాం అని చెప్పుకునే ఇలాంటి నీచ నికృష్ట దుర్మార్గపు రాస్కెళ్ళు, ఇడియట్లు, బాస్టర్డ్లూ మగవాళ్ళల్లో అక్కడక్కడా కనిపిస్తూనే వుంటారు. వాళ్ళుచేసే ఈ వెధవ పనివల్ల స్త్రీల జీవితాలు నాశనం అవుతున్నా ఏమాత్రం ఇంగితం వుండదు. ఇలాంటి బ్రూట్స్‌నీ ర్యాట్స్‌నీ గాడిద మీద వూరేగించి రాళ్ళతో కొట్టికొట్టీ చంపాలండీ'' అంటూ బాధగా కళ్ళు తుడుచుకుని అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

సుందరం కూడా కదిలాడు అక్కడ్నుంచి. ప్రభాకర్ కూడా కదులుతూ సుందరంలో మార్పు తీసుకురావడం కోసం ముందుగానే ప్లాన్ చేసిన డ్రామాను బాగా రక్తికట్టించిన ఆ ఇద్దరు ఫ్రెండ్సుకూ కళ్ళతోనే కృతజ్ఞతలు చెప్పాడు. కాకుంటే ఆ సమయానికి పుణ్యవతే స్వయంగా రావడంతో డ్రామా ఇంకా బాగా పండింది.

''వెళ్దామా?'' అడిగాడు ప్రభాకర్.

''ఏదో పనుందన్నావ్?'' అడిగాడు చిన్నస్వరంతో సుందరం.

''వచ్చిన పని అయిపోయింది. ఇకపద'' అన్నాడు ప్రభాకర్ బైక్ ఎక్కుతూ.

సుందరం బైక్ స్టార్ట్ చేశాడు. అన్నట్లు సుందరం కళ్ళకిప్పుడు కలర్ గ్లాసెస్ లేవు. అతని జేబులో కూడా లేవు. మరి ఎక్కడ పడిపోయాయో?

★

భోగి పండుగ భోజనాలు చేసి అరుగుల మీద కూర్చొని నానాటికీ కళ తగ్గిపోతున్న పండగల గురించి మాట్లాడుకుంటున్న అక్షరజ్ఞానం లేని 'తూనా బొడ్డు' గ్రామప్రజల్ని ఆకర్షించింది ఏవిటయ్యా అంటే కొమ్ముదాసరి వాడి టోపీ పెట్టుకొని బొమ్మల చొక్కాని టక్ చేసి హవాయ్ స్లిప్పర్స్ వేసుకొని ఆకుపచ్చ కళ్ళద్దాలు పెట్టుకొని భుజాన్న బేగ్ తగిలించుకొని వస్తున్న లకిచికి.

లకిచికి తిన్నగా వెళ్ళి గ్రామం మధ్యలో వేపచెట్టు క్రింద ఉన్న అరుగు మీద కూర్చున్నాడు. అప్పటికే కొందరు పిల్లలు, పెద్దలు లకిచికి కూడా ఆ వేప చెట్టు దగ్గరకు వచ్చేశారు.

''ఎవరు బాబు నువ్వు?'' అన్నాడొక ముసలాయన లకిచికిని.

నాపేరు, లకిచికి, నేను సినిమా వాళ్ళని ఫోటోలు తీస్తుంటాను. విమానాల్లోను, రాకెట్లలోను, తిరిగి తిరిగి చిరాకొచ్చింది. సంక్రాంతి పండుగకు పల్లెలు ఇంకాస్త అందంగా ఉంటాయి కదా! ఆ పల్లె సౌందర్యాన్ని ఫోటోలు తీసుకున్నట్టు ఉంటుంది అని సరదాగా చూడ్డానికొచ్చాను'' అన్నాడు.

''నీ పేరులాగే నువ్వు కూడా అదోలా ఉన్నావబ్బాయ్. సినిమా వాళ్ళంటే అర్థం కాకుండా అదోలా ఉంటారు కాబోలు! అబ్బాయ్ ఇమానాల్లోను రాకెట్లలోను ఏ ఊర్లు ఎలతారు బాబూ సినిమాలు తియ్యడానికి'' అన్నాడొకడు.

''ఏ ఊర్లు అంటే ఏం చెప్పను బోలెడు ఊర్లు వెళతాం. ట్రాపికల్ స్ట్రామ్, బర్ముడా ట్రయాంగిల్, వాల్కెనో, ఇలా బోల్డు పేర్లు ఉన్నాయి?!'' అన్నాడు లకిచికి.

''అయ్యేం ఊర్లోగాని నేరు తిరగడం లేదు ఆ పేర్లు అందామంటే?'' అంటొక అవ్వ.

''అవును పేర్లు లాగే ఆ వూర్లు కూడా చాలా వింతగా ఉంటాయ్. ఆ వూర్లోనే ఈ కెమెరా కొన్నాను. ట్రిక్ ఫోటోలు ఎంతో బాగా వస్తాయి. కాని



# ఇస్పెసల్ పుటోలు

వచ్చిన చిక్కల్లా నేను మిమ్మల్ని తీసిన ఫోటో ఇప్పుడు ఇచ్చాననుకోండి సాయంకాలం చూడాలి. సాయంకాలం ఇచ్చాననుకోండి. మర్నాడు పొద్దున్న చూడాలి. అలా చెయ్యకుండా నేను ఇచ్చిన వెంటనే చూచేశారంటే మీ బొమ్మ బదులు ఖాళీ ఫోటో ఉంటుంది'' అని తన జేబులోంచి ఎక్స్‌పోజ్ అయిన రీలు లోంచి తీసి కడిగిన ఫోటో ఒకటి చూపించాడు.

ఫోటోల గురించి వినడమేగాని ఎప్పుడూ ఫోటో తీయించుకోని ''తూనా బొడ్డు'' గ్రామవాసులంతా ఎంతో ఇంట్రెస్టుతో ఫోటోలు తీయించుకున్నారు. వారితో పాటు వారి పెంపుడు జంతువులు, బర్రెలు, ఆవులు, దూడలు, ఎద్దులు, కుక్కలు, పిల్లులు, మేకలు లాంటి వాటితో కొందరు తీయించుకొంటె మరి కొందరు కోళ్ళు, బాతులు పక్కన పెట్టుకొని ఫోటోలు తీయించుకున్నారు. ఆ సాయంకాలానికల్లా తూ.నా.బొడ్డు గ్రామ వాసులను ఫోటోలు తీసేసి నెగిటివ్‌లతో సహా ఎవరి ఫోటోలు వాళ్ళకు ఇచ్చేసి బేగ్‌భుజాన తగిలించుకొని వెళ్ళిపోయాడు లకిచికి.

ఆ మర్నాడు పెద్ద పండుగ అవ్వడం వల్ల ఆ పండుగకు సంబంధించిన హడావిడిలో ఉండిపోయి హడావిడి తగ్గిన తర్వాత ఒక్కొక్కళ్ళు తమ తమ ఫోటోలు తీసి చూడ్డం మొదలుపెట్టారు. అంతే ఆ గ్రామంలో ఒకరి తర్వాత ఒకరు కెవ్వ్, కెవ్వ్, కెవ్వ్ అంటూ అరుస్తూనే ఉన్నారు. అందరు అరుపులు అయిన తర్వాత చూస్తే ఏముంది. అమ్మాయిలకి వెనక ఉండాల్సిన రెండు జడలు, రెండు కనుబొమల పక్కగా వచ్చి ఉన్నాయి. ఒక జడ వేసుకున్న ఆడవాళ్ళకయితే ఆ జడ గడ్డం మీద నుండి వేళ్ళాడుతుంది. మగాళ్ళకు మీసాలు కనుబొమలు లేకుండా గుర్తుపట్టడానికి లేకుండా భయంకరంగా కొందరున్నారు. జంతువులను పక్కన పెట్టుకొని తీయించుకున్న వారికి వీళ్ళ జుట్టు జంతువులకి జంతువుల కొమ్ములు వీళ్ళ గుండు మీద వచ్చేశాయి. కొందరికీ వీళ్ళ చెవుల పక్కగా కుక్క చెవులు, మేక చెవులు వేళ్ళాడుతున్నాయి. వీళ్ళ చెవులు, కుక్కలకి, మేకలకి వచ్చేసి ఉన్నాయి. మరికొందరికి కుక్క, మేక, తలలు వాళ్ళకి, వాళ్ళ తలలు కుక్క, మేకలకు పెట్టి ఉన్నాయి. ఆ ఫోటోలు చూసి నవ్వాలో ఏడ్వాలో తూనాబొడ్డు గ్రామవాసులకు అర్థం కాలేదు.

''వాడు మొదటనే చెప్పాడు కదరా! ఇయ్యి ఇస్ పెసలు పుటోలని అయ్యి ఇట్టానే ఉంటయ్యి కావోసు'' అన్నాడు గ్రామ పెద్ద ముసలయ్య.

**-ఉజ్జిన కనకదుర్గ**

(తాడేపల్లిగూడెం)★

48వ పేజీ తరువాయి

చతుర్వేదిని చూడగానే గుర్తుపట్టాడు నాగాభరణ్.

రాంసేవక్ వంక చూస్తూ అడిగాడు ''మీ గూడానికి ఈయన దొర అయ్యాడా?''

నాగాభరణ్‌కి తిలకం దిద్దుతూ అన్నాడు రాంసేవక్ ''అవును. నువ్వు చెప్పినట్లే జరిగింది''

తను చూపించిన మనిషే వాళ్ళ గూడానికి రాజుగా నిర్ణయం కావడం అతనికీ ఆశ్చర్యంగానే వుంది.

తను అనుకున్నది అనుకున్నట్లుగానే జరిగిపోయేటట్లయితే...

ఈ కుటీరంలోకి బయటకి వెళ్ళిపోవాలని ఎన్నోసార్లు అనుకున్నాడు!

అయినా బయటపడడం సాధ్యం కావడం లేదు. ఎందుకు?

నాగాభరణ్ దిగులుగా వెళ్ళి శేషతల్పం మీద కూర్చున్నాడు.


అతనెందుకలా చేశాడో రాంసేవక్‌కి అర్థమైంది.

దగ్గరికి వెళ్ళి చెయ్యి పట్టుకుని లేపబోయాడు.

ఆ చేతిని వదుల్చుకున్నాడు నాగాభరణ్.

**-జంతర్ మంతర్**

**వచ్చేవారం**



ముగ్గు: టి.అనసూయాదేవి (విల్లివాక్కం, తమిళనాడు)